# మాలతీలత!

* రచన : శ్రీ హెచ్. రమేష్‌బాబు *



(రచయిత)

అనుభవాలు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందులో త్వరగా మాసిపోయేవి కొన్ని. నిరంతరం మదిలో మెదిలి చుట్టూ పరిభ్రమించేవి కొన్ని. నా జీవన సంఘర్షణలో ఎన్నో పాఠాల్ని నేర్చుకున్నా వాటిని మరిచిపోయేనేమో గానీ నేటికీ అనుక్షణం నన్ను వెంటాడే మాలతి జ్ఞాపకాలను మరచిపోలేకుండా వున్నాను.

మాలతి! అవునూ మాలతి ఎవరు?

ఎవరని చెప్పను. మాలతి అంటే సరి ఆమె అపురూప దరనక స్వరనూత్న కమలంలాంటి అందమే కదలాడుతుంది. ఆమెను తలచుకుని కళ్ళు మూసుకుంటే సరి ఆ రూపం లీలగా మెదులుతుంది. మాలతిని ఒక్కసారి చూసిన వాళ్ళెవరైనా సరే జీవితాంతం ఆ అందాన్ని మరువలేరు.

మాలతి గురించి చెప్పాలంటే ఎక్కువే వుంది. చంద్రం మాష్టారి ఆఖరి సంతానం. పసితనంనుండే మా సహవాసం మొదలైంది. నా నాలుగో ఏటనే మా నాన్న నన్ను, మా అమ్మను ఒంటరి వాళ్ళను చేసి పోయాడు. దిక్కులేని మాకు పెద్ద దిక్కుగా నిల్చి కంటికి రెప్పలా కాపాడింది చంద్రం మాష్టారే. మాలతి నా కన్నా రెండేళ్లు చిన్నది. చిన్నప్పటినుండి ఆటపాటల్లో మాది ఒక జట్టు. మా జంటను చూసి పెద్దవాళ్ళు ఏమేమో అనేవాళ్లు. తను నా కన్నా రెండు తరగతులు తక్కువైనా నాతో కూర్చుంటానని ఏడ్చేది. పగలంతా ఒకరిని విడిచి ఒకరం వుండలేక పోయేవాళ్ళం.

నాకిప్పటికీ గుర్తుంది. మాలతి అప్పుడు ఏడవ తరగతి చదువుతోంది. ఆ రోజు ఆదివారం ఇద్దరం కూర్చుని హోంవర్క్ చేసుకుంటువ్నాం. మాలతి వున్నట్టుండి- "ఇపుడే వస్తా"నని వాళ్ళింటి కెళ్ళింది. వెళ్ళి గంట దాటినా తిరిగి రాలేదు. కారణమ్మ అర్థంకాక మరోగంట తర్వాత వాళ్ళింటి కెళ్ళాను. ఏమిటోగానీ వాళ్ళింట్లో అంతా హడావిడిగా వుంది. మాలతి మూలగా కూర్చుని వుంది. పేరంటాండ్లు ఏమేమో చేస్తున్నారు. నా కదంతా అర్థంకాక ఆలోచిస్తూ ఇంటికొచ్చాను. అమ్మను అడుగుదామనుకున్నాను. ఏమంటుందోనని అడగలేదు. ఆ రోజు రాత్రి పడుకుని ఆలోచించాను. అయినా అర్థంకాలేదు.

మర్నాడు ఉదయం మాలతిని చూడాలని వెళ్ళాను. నన్ను చూడగానే సిగ్గుతో ముడుచుకుపోయింది. ఏమిటోనని అయోమయంగా వుంది.

'ఏమిటీ అలా ఉన్నావు' అంటూ ముందుకెళ్ళబోయాను.

'ఏయ్ ఆగు! అక్కడే వుండు నన్ను ముట్టుకోకూడదని అమ్మంది. ఇలా కూర్చోపెడితే పెద్దదాన్నయిపోయానట.'

మాలతి మాటలు అర్థంకాక 'అంటే' అంటూ ప్రశ్నార్థకంగా ముఖం మార్చాను.

"అంటే అక్కలాగ నేను ఓణీలు వేసుకోవాలట" అంటూ జవాబిచ్చింది.

అప్పుడర్థమయింది. అంతలోనే చంద్రం మాష్టారు వచ్చి "ఏరా శేఖర్ నిన్నటినుంచి ఎక్కడకెళ్ళావ్?" అన్నాడు.

జవాబియ్యలేదు. ఇకనుండి నాకు మాలతి దూరమవుతుందన్న బాధ నిండిపోయింది. ఆయనే మళ్ళీ 'సరేగానీ

అలా తోటలో కెళ్ళొద్దాంరా' అంటూ ఇద్దరం బయల్దేరాము. అరటిమట్టలు, కొబ్బరిమట్టలు, పళ్లూ, పూలు తీసుకొచ్చాం. మాలతి కూర్చున్న చుట్టూ అందంగా అలంకరించాము.

అలా వారం రోజుల తర్వాత మాలతి తిరుగాడుతోంది. కానీ ఎప్పటిలా కాదు. మాలతిలో చాలా మార్పొచ్చింది. మాట్లాడడం తక్కువైంది. అంతవరకూ లేని అందాలు దిద్దుకుంటోంది. రోజురోజుకు మార్పుతో ఎదిగిపోతోంది. పెద్దదానిలా ప్రవర్తించేది. ఎప్పటిలా నాతో చలాకిగా మాట్లాడడంలేదు. ఏదో సిగ్గుతో తూచితూచి మాట్లాడేది. ఎలాగో ఊర్లోనే పదివరకు చదివి ఆపేసింది.

మనం కాలాన్ని ఆపలేం అది నిరంతర వాహిని. గతాన్ని ముఖంపై పులిమి భవిష్యత్ వైపు నెట్టేస్తూ తన దారిని వెళ్ళిపోతుంది. పరికిణీ మోకాళ్ళవరకు కట్టి చిట్టి జాకెట్టులో బొద్దులో కనబడే మాలతి పాదాలవరకు పరికిణీతో ముందుకొచ్చి సిగ్గుతెరలా కప్పుకొని చీరకుచ్చిళ్లు సవరిస్తూ కొంగ్రొత్త అందాలు దిద్దుకున్న మాలతితోటి బాల్యంపై వసంతాలు చల్లుకున్న ఆ దినాలు ఎలా మరువ గలను.

నా చదువులు ఆగలేదు డిగ్రీవరకు. అందుకు అమ్మ కోరిక చంద్రం మాష్టారు సహకారాలే. తరువాత బాంక్ లో గుమాస్తాగిరి వెలగబెడుతున్నాను. అమ్మ సంతోషానికి అంతులేదు. అప్పటినుండే మొదలైంది పెళ్ళీ పెళ్ళీ అని అమ్మ పోరు. నా కెందుకో పెళ్ళి గురించిన ఆలోచనలు లేకపోవడంతో ఆమె కోరికను ఆమోదించలేక ఆ పోరు పడలేక ఓసారి నాలుగు నెల్లు ఊరెళ్ళలేదు. ఉత్తరాలుమీద ఉత్తరాలు రాస్తోంది. కనీసం తన్నుచూసయినా వెళ్ళమని. నాక్కూడా చూడాలనిపించి ఓ నాలుగు రోజులు సెలవు పడేసి పయనమైనాను.

భోజనం ముగిసిం తరువాత ఏదో పాత పేపరు తిర గేస్తూ కుర్చీలో కూర్చున్నాను మా ఇంటికి రెండిళ్ళవతలే వున్న మాష్టారింటినుంచి ఏవో వెర్రికేకలు వినొస్తున్నాయి. మరో అరగంట దాకా ఆ కేకలు అలాగే కొనసాగు తున్నాయి. అసలా కేకలు ఎవరివో గుర్తించలేక పోతు న్నాను. కాస్త శ్రద్ధగా విన్నాను, అది...అది మాలతి గొంతు. మాలతి ఏమిటి ఇలా కేకలు వేయడం ఏమిటి? నా కంతా అయోమయంగా వుంది.

"అమ్మా!" అంటూ వంటింట్లోని అమ్మను పిలిచాను.

"ఏమిట్రా" అంటూ వచ్చింది కొంగుతో చేతులు

'కథాంజలి' స్వర్ణోత్సవ సంచికకు మా శుభాకాంక్షలు:

కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్ షీట్లు సిల్కు జంకాళాలు, పూలు జంకాళాలు, హాలు జంకాళాలు, డైనింగ్ హాలు జంకాళాలు ప్రసిద్ధి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, వారు మంచి లాభం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

1958 లో స్థాపించి రజతోత్సవం జరుపుకొన్న సంస్థ.

—: తయారించువారు :—

Phone : 2069

**J. P. M. Textiles**

Post Box No. 60 : : BHAVANI - 638 301.

తుడుచుకుంటూ.

"ఆ కేకలెవరివి?" అన్నాను నేను.

అమ్మ సమాధానంలేదు. రెట్టించాను.

తడబడుతూ 'మాలతిరా దానికి పిచ్చిలేచింది" అంటూ అక్కడ నిలువలేక వంటింట్లోకి నడిచింది.

'ఏమిటీ? మాలతికి పిచ్చా! హిమాలయాలన్నీ ఒక్కసారిగా నాపై కూలినట్లు కుదించుకుపోయాను బాధగా. ఇక అమ్మను వివరాలడగాలనిపించలేక నిలువలేక మాష్టారింటికి నడిచాను. ఎదురింట్లో సామానంతా చిందరవందరగా పడి వున్నాయి. మాలతి అలానే పిచ్చిగా అరుస్తూ సామాన్లన్నీ విసిరేస్తోంది. మాష్టారు మాలతిని సముదాయిస్తున్నాడు. అయినా వినడంలేదు. తండ్రిని విడిపించుకుని పక్కనే వున్న కుర్చీని ఎత్తి మాస్టారుపై విసరబోతోంది. అంతే! పరుగులాంటి నడకతో వెళ్ళి కుర్చీని లాక్కుని మాలతీ ఏమిటిది అంటూ పక్కకు లాగేశాను. నన్ను చూస్తూనే అంత ఆవేశంలో వున్న మాలతి అమాయకంగా మారిపోయి—

'చూడు శంకరం వీళ్ళంతా నన్ను పిచ్చిదాన్నంటున్నారు. పిచ్చి లేచిందని చంపేస్తారట! పిచ్చి నాకా వీళ్ళకా వీళ్ళు నన్ను చంపేస్తారు శంకరం ప్లీజ్!' అంటూ బోరున ఏడుస్తోంది.

ఎలాంటి మాలతి ఎలా మారిపోయింది. చెరిగిన జుట్టు గడ్డిపోచల్లా మారి మాసిన గుడ్డలు ఆమె అందాన్ని మురించాయి. మాస్టారు నిశ్చేష్టుడై నిలుచున్నవారు అక్కడ నిలువలేక అక్కడినుండి పెరటివైపు నడిచారు. మాలతి అలాగే గోడవారగా చతికిలబడి కూర్చుని ఏడుస్తోంది.

అందుకే నాకు భగవంతుడంటే నమ్మకం లేకుండా పోయింది. నిజానికి వాడు తెలివిలేని మూర్ఖుడు! కాకపోతే మంచివాళ్ళపైనే పగబట్టే బద్ధిహీనుడు ఈ దేశాన్ని దోచుకునే దొంగల్ని పట్టి పీడించడేం!

ఆ రోజు రాత్రి పడుకునే ముందు అమ్మతో 'అమ్మా మాలతిలా మారడానికి కారణం?'

'ఏమో బాబూ! అంతా దానికి పిచ్చి పట్టిందని దెయ్యం పట్టిందని చాతబడి చేయించారని అంటున్నారు. పాపం దాన్ని తలుచుకుంటేనే గుండె తరుక్కుపోతోంది' అంది అమ్మ దుఃఖాన్ని ఆపుకుంటూ.

## శుభాకాంక్షలు!


'కథాంజలి' అన్ని ఆటుపోటులను ఎదుర్కొని స్వర్ణోత్సవం జరుపుకోవటం అనేది ఈ రోజుల్లో చాలా గొప్ప విషయం. ఎన్నో పత్రికలు వెలువడ్డాయి, అంతరించి పోయాయి. ముఖ్యంగా పేర్కొనాలంటే పెద్ద పెద్ద పేరు మోసిన సంపాదకత్వంలో వెలువడిన 'భారతి' ఇపుడు లేదు. గాని మన కథాంజలి ఇపుడు 50 వ సంవత్సరంలో ఆనందంగా అడుగిడింది. 'కథాంజలి'కి ఎన్ని సంవత్సరాలో నాకు అన్ని సంవత్సరాలు నిండుతాయి. 'కథాంజలి' నేను ఒకేసారి పుట్టాం. "కథాంజలి" స్వర్ణోత్సవ దినం నా జన్మదినంగా భావిస్తాను. ఇంతటి కార్యదీక్షతో నడుపుతూన్న ఎడిటర్‌గార్కి ఆరోగ్య ఐశ్వర్యాలొసగి ఆ భగవంతుని కృపలో శతాయువుగా ఈ భువిలో పడివుండాలని కోరుతూ!

మీ ప్రవీణ్ సుశ్రీ

బెల్లంపల్లి - 504 251

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితం. ఎవరిని ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏ మాత్రమూ బాధ్యులు కాము.

—సం॥



'పిచ్చి మాలతికి కాదమ్మా మీకు! మీకే పట్టింది. దెయ్యం, భూతం, చేతబడి అంటూ ఇంతరకు ఏ డాక్టరుకు చూపించకపోవడం మీ పిచ్చిగాకపోతే కాస్త మతి భ్రమించిన దానికి మీరంతా లేని ఆపోహలతో వ్యాధిని ముదిరిస్తున్నారు' అన్నాను ఆవేశంగా.

'అదేమిట్రా దానికి దెయ్యం పట్టిందని చంద్రం అన్నయ్య ఏవో మంత్రాలుకూడా చేయిస్తున్నారు కదా!' అంది అమ్మ అమాయకంగా.

"అది పిచ్చి కాదమ్మా అదోరకమైన మతిభ్రమణంవల్ల అలా జరిగివుంటొచ్చు కదా!"

"అయితే ఏం చేద్దాంరా మరి!" అమ్మంది.

"ఏమీలేదమ్మా మంచి సైక్రియాటిస్టుకు చూపించడం మంచిది. ఎన్నో రోజులు కాలేదు తప్పక నయం అవుతుంది."

'అంతా సరే మాస్టారు అంత ఖర్చు చేయగలడాని' అనుమానంతో వెలిబుచ్చింది అమ్మ.

అవసరమైతే మనమే తీసుకెళ్ళి చూపిద్దాం.'

'కానీ మాస్టారు ఒప్పుకుంటాడాని. ఐనా వయసులో వున్న ఆడపిల్ల' అంది సాలోచనగా.

'అమ్మా నేను నీ కన్న కొడుకును. ఎవరేమనుకున్నా నేను భయపడను. మనం తప్పు చేయనపుడు భయపడనవసరంలేదు' అన్నాను అమ్మను ఒప్పించే రీతిలో.

అమ్మ సరేనంది! ఆ తరువాత మాస్టారును ఒప్పించడం అంత కష్టం కాలేదు.

నాకు తెలుసు మాలతిని మామూలు మనిషిని చేయాలంటే ఖర్చుచేయక తప్పదని. అయినా మళ్ళీ మనిషిని చేయాలన్నదే నా కర్తవ్యం. డాక్టర్ సలహా ప్రకారం క్లినిక్‌లో మూడునెల్లు వుండవలసి వచ్చింది. అప్పటినుండి మిత్రులు పార్టీలు అన్నీ మానేశాను మరిచిపోయాను మాలతిని మామూలు మనిషిని చేయాలన్న ప్రయత్నంలో. తన తల్లిదండ్రులను చూస్తే మళ్ళీ ఎప్పటిలా చేసేది. అందుకే వాళ్ళను రావద్దన్నాను. ఎప్పటి కప్పుడు ఉత్తరాలు వ్రాసేవాడ్ని.

చూస్తుండగానే మూడు నెలలు గడిచాయి. మాలతిలో కొంత మార్పు కనిపిస్తోంది. అప్పుడుగానీ నాలో కాస్త రిలీఫ్ అనేది కలిగింది. డాక్టరు సలహాతో ఇంటికి తీసుకు వచ్చాను. ఊరికి తీసుకెళ్ళొద్దన్నాడు డాక్టరు. ఎప్పటిలా అరుపులు కేకలు లేవు. కానీ అమాయకత మౌనంగా

'కథాంజలి' స్వర్ణోత్సవ సంచికకు మా శుభాకాంక్షలు

NOVEL DIAMONDS
NOVEL DIAMOND WORKS

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.
అన్ని విధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.

: వివరములకు :

Phone No. 27468

Novel Diamond Works

7-A/2, North Sowrastra St. : : TIRUCHIRAPALLI—620 008.

వుంటూ పిలుస్తేగాని పలికేది కాదు. రోజులు గడిచేకొద్దీ మెరుగుదల కనిపిస్తుంది. వడ్డించి పిలిస్తే గాని భోజనానికి లేచేది కాదు నేనెప్పుడూ పనిచెప్పేవాడ్ని కాదు. సాయంకాలం నేను ఆఫీసునుండి తిరిగి వచ్చేవరకు నా కోసం అలాగే కాచుక్కూర్చునేది తప్ప కనీసం కాఫీ అయినా చేసుకు తాగేదికాదు. నేను వచ్చి కాఫీ పెట్టిస్తే త్రాగేది. ఎంత ఆలస్యంగా వెళ్ళినా ఎందుకు ఏమిటి అని అడిగేది కాదు.

ఆ రోజు ఆఫీసులో తలనొప్పిగా వుంటే పర్మిషన్ తీసుకుని ఇంటికొచ్చేసి అలసటగా ఈజీచైర్లో కూర్చున్నాను అలా కూర్చున్న నన్నుచూసి ఏమనుకుందో ఏమోగాని గాబరాగా వచ్చి-

"ఏమైంది?" అడిగింది అమాయకంగా.

నేననుకోలేదు మాలతి యిలా అడుగుతుందని.

"ఏమీలేదు కాస్త తలనొప్పి" అన్నాను.

"అలాగా ఈ అమృతాంజనం పట్టించుకో! నేను టీచేసి ఇవ్వనా" అంటూ టేబుల్ పైనున్న అమృతాంజనం సీసా అందించింది.

ఆశ్చర్యం! మాలతిలో మార్పు ఒక మలుపు తిరిగిందని అనుకుంటు 'అలాగే' అన్నాను.

వంట గదిలోకి నడిచింది టీ కోసం.

ఇన్నాళ్ళనుండి మాలతిని మనిషిని చేయగలనా లేదా నా ప్రయత్నంలో ఎంత సార్థకత చేకూరుతుందని బాధపడే వాడ్ని కానీ ఆ రోజు ఎంత ఆనందంతో తేలియాడానో. కాలం కదిలిపోతూనే వుంది. కాలెండర్ కాగితాలు మారుతూనే వున్నాయి. దాదాపు సంవత్సరం అయింది. మాలతి మామూలు మనిషయింది. వంటా వార్పూ తనే చేస్తుంది. ఎప్పటిలా ఆ నవ్వులు. అవే అందాలు అన్నీ పునరావృత మయ్యాయి.

ఇలా మాలతి మామూలు మనిషిగా మారేవరకు నా బ్యాంకు బ్యాలెన్స్ అంతా అయిపోయింది. అంత ఖర్చయినా నాలో మాలతి మళ్ళీ ఎప్పటిలా మారిందన్న సంతృప్తి మాత్రం మిగిలింది.

అప్పటికే పెళ్ళిచేసుకొమ్మని పోరుపెడుతోంది. ఇన్నాళ్ల నుండి పెడచెవిన పెట్టినా పెళ్ళి అన్న ఆలోచన అప్పుడప్పుడే మొలకెత్తింది. కారణం? మాలతిని నా దానిగా

"కథాంజలి" సంపాదకులు శ్రీరాఘవాచారిగార్కి-

కృతజ్ఞతాంజలులు!

ఆర్యా-

ఎన్నో కష్టనష్టాలు యెదుర్కొంటూ చక్కని సాహిత్య సుధలు చిమ్ముకుంటూ ముందుకు సాగిపోతున్న మన 'కథాంజలి' పత్రిక స్వర్ణోత్సవం జేసుకొన బోతున్నందుకు నే నెంతో సంతోషపడుతున్నాను. సకల సుందర సాహితీ రచనా భరణ భూషితమై విజ్ఞాన జ్యోత్స్నలు విరజిమ్ముతూ అరుదెంచనున్న 'కథాంజలి' కిన్నెరకు కవితాంజలి సమర్పించుకుంటున్నాను. యువతరానికి సముచిత స్థానాన్ని యిచ్చి, వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషిసల్పుతున్న మీకు మదీయ హృత్పూర్వకాభివందన శతయులు-


త్రికరణ శుద్ధిగా, పత్రికాభివృద్ధిని కాంక్షిస్తూ, సర్వదా పరమాత్ముని అనుగ్రహాశీసులు అండదండగా నుండగలందులకు ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

ఇట్లు,

భవదీయుడు

"గంజన్మోరా"

మామిళ్ళ గూడెం—ఖమ్మం—పట్నం-507 001.



With best compliments from :

R.K.S. KNITTINGS TIRUPUR

Ttade Mark
Regd. No. 342215

మా ప్రత్యేక తయారింపులు :–

- 100% ఫైన్
- జిప్పీ ఫైన్
- రాకెట్ ఇంటర్‌లాక్
- 100% రిబ్ బ్రీఫ్స్
- ట్రంక్స్
- పాయల్ ఫైన్
- మైసన్ ఫైన్
- 100% పాయల్‌కలర్ వెస్ట్స్
- మమతా ఫైన్

Phone : 22016

R. K. S. Knittings
43, Cauvery St, Odakkadu TIRUPUR-638 602.

చేసుకోవాలన్న తలంపుతో. ఇందులో స్వార్థం వుందో లేదోగాని ఇన్నాళ్ళ నా సాన్నిత్యంలో వున్న మాలతి నేను మలచిన శిల్పం అని ధైర్యంగా చెప్పుకోగల్ను. అందుకే నా దాన్ని చేసుకోవాలన్న ఆలోచన తప్పుకాదనే అన్న నిర్ణయంతో వున్నాను. మా కులాలు వేరైనా మాస్టారు, అమ్మ అభ్యంతరం చెప్పరని నా నమ్మకం.

ఈ విషయమే అమ్మకు, మేస్టారుకు రాద్దామని లెటర్స్ తీసుకుని ఆఫీసునుండి ఇంటికి బయల్దేరాను.

"మాలతీ ఏంచేస్తున్నావ్" అంటూ గడపలోకి అడుగు పెట్టాను. ఎదురుగా ములతి ఎవరో యువకుడితో మాట్లాడుతోంది. ఆశ్చర్యంతోనే అడుగు ముందుకు వేశాను. ఏదో తప్పుచేసిన దానిలా లేచి నవ్వు ముఖానికి పులుముకుని మా యిద్దరి పరిచయాలు చేసింది. ఇద్దరికీ టీ ఇచ్చింది. తరువాత అతనెళ్ళిపోయాడు. నేనలాగే కూర్చుండిపోయాను. మాలతిలోపల వంట చేస్తూంది.

హృదయంలో ఏదో సంఘర్షణ, అలజడి. అర్థంకాని సమస్యల ఉత్పన్నం అనుకున్నదేమిటి, జరుగుతున్న దేమిటి అంతా గందరగోళంగా వుంది. మాలతి అభిప్రాయం సగం తెలిసినట్టే అయినా అడగాలనుకున్నాను. భోజనం చేస్తూ అడిగాను.

'మాలతీ అతనెవరు?'

......జవాబులేదు.

'వినబడటంలేదా అతనెవరు?' రెట్టించాను.

'అతను...అతను ఎదురింట్లో వుంటున్నాడు. మా కులమే ఏదో ఆఫీసులో పనిచేస్తున్నాడు. ఏమీ లేదు కాస్త పరిచయం అంతే' అంది.

తత్తరపాటుతో అంతరార్థం గ్రహించిన నేను 'మాలతీ వాస్తవం చెప్పు మనసులో పెట్టుకోకు అతనిపై నీ అభిప్రాయం నీకు నచ్చాడా!'

జవాబివ్వలేదు. కాని సిగ్గుతో ముడుచుకుపోయింది. మెల్లిగా 'అవును' అంది.

నాలో నేనే నవ్వుకున్నాను నిస్తేజంగా.

ఆ రాత్రి పడుకోబోయేముందు మాలతికి సంబంధం చూశానని మాస్టారికి, అమ్మకు, తను ఇంతకుముందు చూసొచ్చిన అమ్మాయినే కుదర్చమని ఉత్తరం రాశాను.

అవునూ! నేను మాలతిని ప్రేమించానా? ప్రేమించానో ఏమో కానీ ఆరాధించాను. ఆ దృష్టిలో అదే గొప్పతనం! ఇంత ఖర్చు చేసింది మాలతి కోసం! ఆమె మనిషిగా మారడంకోసం. మరి ఆమె కోరిన వాడికిచ్చి పెళ్ళిచేయడమే ఉత్తమం! అందుకే అమ్మను మరో సంబంధం కుదర్చమని రాజీపడిపోయాను. అందుకే అంటారు ప్రేమ కోరేది త్యాగమేనని.

అనుకున్నట్టుగా మాలతి పెళ్ళి జరిగిపోయింది. ఆ తర్వాత నా పెళ్ళీ జరిగిపోయింది. ఒక దశాబ్దం మమ్మల్ని వెనక్కి నెట్టిపోయినా నేను మాత్రం మాలతిని మరువలేకపోతున్నాను. ఆమె జ్ఞాపకాలు నన్ను వెంటాడుతూనే వున్నాయి. మధురమైన అనుభవాల్తో కూడిన మాలతి నా హృదయం చుట్టూ అల్లుకుపోయింది మాలతీ లతలా. □